2023, జూలై నెల సంచిక

# తమసోమా జ్యోతిర్గమయా...

.....చీకటి నుంచి వెలుగులోనికి

Monthly Magazine of Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital, Rekurthi, Karimnagar సంపుటి: 1 సంచిక: 7

Published by Lion Konda Venu Murthy pmjf, Chairman

Technical Support by Lion Galipelli Venkat, LC Karimnagar Manair

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

### చైర్మెన్ గారి సందేశం



**ప్రియమైన లయన్ మిత్రులకు నమస్కారం**

జూలై మాసం అనగానే మనకు లయనిస్టిక్ ఇయర్ మొదలవుతుంది అనే విషయం తెలిసిందే. క్రొత్త ఇయర్‌లో మంచి కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నాను. అలాగే మన ఆసుపత్రిలో 1, జూలై రోజున డాక్టర్స్ డే జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి డి. అపర్ణ రెడ్డి UBI రీజినల్ హెడ్ గారు ముఖ్య అతిథిగా రావడం జరిగింది, అలాగే జిల్లా కలెక్టర్ RV కర్ణన్ గారు సందర్శించి గ్రీన్ లేజర్ పరికరం ప్రారంభించడం జరిగింది. గోవింద్ రాజ్ PDG గారు ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. ఈ మాసంలో ఆసుపత్రిపై డాక్యుమెంటరీ ఫిల్మ్ తీయడం జరిగింది. ఈ మాసంలో 1149 ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది.

మీ

**(లయన్ కొండా వేణు మూర్తి)**
చైర్మన్- లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్,
డా. భాస్కర్ మాఢెకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి.
Email: kvm5678@gmail.com
Mobile: 63097 20222

# ప్రత్యేక నేత్ర సేవలు మరియు నిపుణులైన డాక్టర్ల సందర్శన సమయాలు

గ్లకోమా, డయాబెటీస్ రెటినోపతి మరియు మెల్లకన్నులకు సంబందించిన నిర్ధారణ మరియు చికిత్సల కొరకు ప్రత్యేక నిపుణులైన వైద్యులు ఈ కింద తెలిపిన రోజులలో మన లయన్స్ ఉదార కంటి ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారు.

## ఆగస్టు, సెప్టెంబర్ నెలలో విజిటింగ్ డాక్టర్ల తేదీలు

| | | |
|---|---|---|
| డయాబెటీస్ రెటీనా సేవలు | డా. పావని రెడ్డి | 17 ఆగష్టు, 2023 |
| డయాబెటీస్ రెటీనా సేవలు | డా. పావని రెడ్డి | 31 ఆగష్టు, 2023 |
| మెల్లకన్ను సేవలు | డా. తులసి ప్రియ | 4 సెప్టెంబర్, 2023 |
| గ్లాకోమా సేవలు | డా. బచ్చు సింధు | 7 సెప్టెంబర్, 2023 |

# నేత్రజ్యోతి

## .....కంటి చూపును బహుమతిగా ఇవ్వండి

మేము చేస్తున్న నేత్ర యజ్ఞంలో భాగంగా సేవా భావం కలిగిన మిత్రులందరిని భాగస్వామ్యం చేయాలనే తలంపుతో నేత్రజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు కేవలం రెండు వేల రూపాయలు చెల్లించినట్లయితే వారి పేరుమీద కానీ లేదా వారు సూచించిన వారి పేరు మీద కానీ ఒక నిరుపేదకు ఒక IOL సర్జరీ చేయడం జరుగుతుంది. ఇలా ఎంతమందికైనా రెండువేల చొప్పున ఇచ్చి పేదవారికి కంటి చూపును బహుమతిగా ఇవ్వండి. ఒక అంధుడికి చూపు ప్రసాదించడం కన్నా గొప్ప దానం ఇంకేముంటుంది.




మీయొక్క పుట్టినరోజు, పెళ్లిరోజు లేదా మీ పిల్లల పుట్టినరోజు సందర్భంగా మీరు రెండు వేలు విరాలమిచ్చి ఒక పేదవాడికి చూపును బహుమతిగా ఇవ్వండి.

# డాక్టర్స్ డే ఉత్సవాలు

లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాధేకర్ నేత్ర వైద్యశాలలో డాక్టర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డి. అపర్ణ రెడ్డి, Regional Head, Union Bank of India, గారు డాక్టర్ల సేవలను కొనియాడారు. నేత్ర వైద్యశాల యొక్క సేవలు అమోఘమని, అభినందనీయమని పేర్కొన్నారు.

డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



**ఆసుపత్రి చైర్మెన్ మరియు బోర్డు సభ్యులతో డి. అపర్ణ రెడ్డి గారు**



**నేత్ర పరీక్ష చేయించుకుంటున్న డి. అపర్ణ రెడ్డి గారు**



**నేత్ర పరీక్ష చేయించుకుంటున్న డి. అపర్ణ రెడ్డి గారు**



**ఆసుపత్రి సిబ్బందితో డి. అపర్ణ రెడ్డి గారు**

డి. అపర్ణ రెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ సందర్భంగా ఆసుపత్రి యజమాన్యం అభ్యర్థన మేరకు ఒక Cash Deposit Machine (CDM)ను ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేయడానికి అంగీకరించారు.

# డాక్టర్స్ డే ఉత్సవాలలో భాగంగా డాక్టర్లకు సన్మానం



డాక్టర్స్ డే సందర్భంగా  డా. ఆండ్రు పావని రెడ్డి గారికి
సన్మానం చేయడం జరిగినది



డాక్టర్స్ డే సందర్భంగా
డా. బచ్చు సింధు గారికి
సన్మానం చేయడం జరిగినది




డాక్టర్స్ డే సందర్భంగా
డా. తులసి ప్రియ గారికి సన్మానం చేయడం జరిగినది





PDG లయన్ గోవింద్ రాజ్, జిల్లా 320F, గారు తేదీ 11 జూలై రోజున లయన్స్ కంటి ఆసుపత్రిని సందర్శించడం జరిగినది. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక సేవల గురించి వారికి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా లయన్స్ సేవాసంస్థ ద్వారా ఏర్పడిన ఆసుపత్రిని అభివృద్ధి చేసి ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఇంత మంచి సేవలు అందిస్తున్నందులకు యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.



# కంటి ఆసుపత్రికి సహకారం

తేదీ 14 జూలై 2023 రోజున మంత్రివర్యులు శ్రీ గంగుల కమలాకర్ గారిని లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాధేకర్ నేత్ర వైద్యశాలను కొత్త పరికరాలతో ఆధునికరించడానికి సహాయం చేయవలసిందిగా అభ్యర్థన చేయడం జరిగింది. అట్టి మనవిని విని వారు సానుకూలంగా స్పందించారు. కంటి ఆసుపత్రిని పలు రకాల క్రొత్త పరికరాలను సమీకరించుకొని ప్రజలకు మరిన్ని విలువైన సేవలను అందించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని చైర్మన్ కొండ వేణు మూర్తి గారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి, ప్రకాష్ హోల్ల, బొమ్మ పవన్, కోల అన్నా రెడ్డి గారు పాల్గొన్నారు.

# కంటి ఆసుపత్రిలో గ్రీన్ లేజర్ సేవలు ప్రారంభం







తేదీ 20 జూలై 2023, రోజున ఉదయం ఆర్‌వి కర్ణన్ కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారు లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాదేకర్ నేత్ర వైద్యశాలను సందర్శించి రూ. 49.50 లక్షల విలువైన అత్యాధునిక నేత్ర పరీక్షల మిషన్‌ను ప్రారంభించారు. ఈ ఎలక్ట్రానిక్ ఉపకరణం ఉపయోగించి మధుమేహ బాధితులు వారి డయాబెటిక్ రేటినోపతీ వ్యాధికి సులభంగా చికిత్స చేయబడుతుంది. కలెక్టర్ కర్ణన్ గారు ఆసుపత్రిలోని పలు ఆధునిక నేత్ర వైద్య పరికరాలు అయిన OCT మధుమేహ బాధితులకు స్కానింగ్ ద్వారా కంటికి మధుమేహం వలన కలిగే నష్టాన్ని పరీక్షించవచ్చు, IOL మాస్టర్ ద్వారా రోగికి కంటి ఆపరేషన్ ముందు స్కానింగ్ ద్వారా ఖచ్చితమైన లెన్స్ వేయవచ్చు, HFA ద్వార

గ్లకోమా వ్యాధిగ్రస్తులు తమ కంటికి జరుగుతున్న నష్టాన్ని పరీక్షించగల పలు పరికరాలను చూసి సంతోషం, ఆశ్చర్యం వ్యక్తం చేశారు. లేటెస్ట్ ఆపరేషన్ థియేటర్లు , క్యాంపు వార్డ్, పేయింగ్ వార్డు, ఆసుపత్రిలోని పలు విభాగలను సందర్శించి పేద ప్రజలకు జరుగుతున్న సేవలను అభినందించారు. ఆసుపత్రి ప్రారంభించి నప్పటినుంచి నేటి వరకు 7,42,442 మంది రోగులకు నేత్ర పరీక్షలు, చికిత్సలు చేయడంతో పాటు 8,735 గ్రామీణ క్యాంపులు నిర్వహించడం, ఇప్పటి వరకు 1,61,681 కాటరాక్టు ఆపరేషన్లు నిర్వయించడం జరిగింది. ఇలాంటి పలు విషయాలను కలెక్టర్ గారు తెలుసుకొని లయన్ కొండా వేణుమూర్తి నాయకత్వంలోని ఆసుపత్రి మేనేజ్‌మెంట్‌ను మనస్ఫూర్తిగా అభినందించారు. ఆసుపత్రి శుభ్రతను, రోగులకు అందుబాటులో ఉన్న పలు సేవల గురించి తెలుసుకొని అభినందించారు. ప్రభుత్వం తరఫున తగు సహకారం అందచేస్తామని




తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ హెూల్ల, డా. టి. మురళీధర్ రావు, బొమ్మ పవన్ కుమార్, కోల అన్నారెడ్డి ట్రస్ట్ బోర్డు సభ్యులు, క్లబ్ అధ్యక్షులు లంబు సుధాకర్ రెడ్డి, RC పెద్ది విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



డయాబెటీస్ రెటీనా పేషెంట్ల వ్యాధి నిర్ధారణ చికిత్సలో ఉపయోగించే గ్రీన్ లేజర్ మెషిన్, 49.50 లక్షల వ్యయంతో కొనుగోలు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగినది.

# జూలై మాసంలో క్రింద తెలిపిన ప్రాంతాలలో
# 18 ఔట్ రీచ్ క్యాంపులు నిర్వహించడం జరిగినది.

క్యాంపులు జరిగిన ప్రదేశాలు:

| | | | | |
|---|---|---|---|---|
| రాయికల్ | లక్షెట్టిపేట్ | పెద్దపల్లి | గంగాధర | గోదావరిఖని |
| కోరుట్ల | ఇబ్రహింపట్నం | వెంకట్రావుపల్లి | ఇటిక్యాల్ | |
| మంథని | వెనుగుమట్ల | వెల్లుల్ల | హుజూరాబాద్ | |

## క్యాంపులు





**జూలై 11, 2023** రోజున గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నిర్వాహకులు గ్రామ పెద్దలు రాజేశ్వరరావు గారి సహకారంతో 60 మంది పేషెంట్లను చూసి వారిలో 39 మంది పేషెంట్లకు మోతె బిందు ఉన్నదని రిజిస్ట్రేషన్ చేసుకోవడం, ఇందులో 37 మంది పేషెంట్లను ఈ రోజు రేకుర్తి కంటి హాస్పిటల్‌కు తీసుకురావడం జరిగినది రేపటి రోజున వీరందరికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు.






**జూలై 13, 2023** రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపెల్లి వారి ఆధ్వర్యంలో ఈ రోజు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఇందులో 96 మంది పేషంట్లను చూసి 41 మంది పేషంట్లలో మోతే బిందు ఉన్నదని గుర్తించి వారిలో 40 పేషెంట్లను రేకుర్తి లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్‌కు తీసుకురావడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాజేశ్వరరావు, శశాంక మరియు సభ్యులందరు పాల్గొన్నారు.




**జూలై 17, 2023** రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ గంగాధర వారి ఆధ్వర్యంలో ఈ రోజు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. 78 మంది పరీక్షలు చేయించుకోగా వారిలో 43 మంది పేషంట్లకు కంటి ఆపరేషన్ అవసరం ఉన్నదని గుర్తించి, వారిలో 38 మంది పేషెంట్లను రేకుర్తి లైన్స్ క్లబ్ హాస్పిటల్‌కు తీసుకురావడం జరిగినది. ఈ కార్యక్రమంలో గంగాధర లయన్స్



క్లబ్ అధ్యక్షులు దూలం కళ్యాణ్, బాపురెడ్డి మరియు క్లబ్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.








# కంటి ఆపరేషన్ తర్వాత జనరల్ వార్డులో విశ్రాంతి పొందుతున్న రోగులు








**A presentation by Appaswamy company on LASIK equipment**

# వైద్య సేవల కోసం వేచి ఉన్న పేషెంట్స్ (OP)











# లయన్స్ క్లబ్ మిత్రులకు ముఖ్య వినతి

మీరు ఎంతో శ్రమకోర్చి, మీ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి పేద ప్రజల కొరకు చేస్తున్న సేవ అభినందనీయం. మీయొక్క సేవకు తగిన ప్రాచుర్యం తేవాలనే తలంపుతోనే ఈ పత్రిక ప్రచురిస్తున్నాము.

కాబట్టి దయచేసి మీరు నిర్వహించే నేత్ర వైద్య శిభిరాల యొక్క సమాచారం, అనగా నేత్ర వైద్య శిభిరం ఎక్కడ నిర్వహించినది, పాల్గొన్న లయన్స్ అధికారులు, సభ్యులు మరియు ఇతర గ్రామ అధికారుల పేర్లతో పాటు ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు మరియు శస్త్ర చికిత్స ఎంతమందికి చేయించారు, మొదలగు వివరాలు మరియు కనీసం రెండు ముఖ్యమైన ఫోటోలు మీ క్లబ్ బ్యానరు కనిపించేవిధంగా తీసుకొని మా ఈమెయిల్‌కు లేదా వాట్సప్ ద్వారా పంపించండి.

**Email: kvm5678@gmail.com**

**వాట్సప్ నంబరు: 63097 20222**

## Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital

## JULY PERFORMANCE

- Total Outreach Camps organized - 18
- Total OP saw - 3009
- Free Operations - 459
- Paying Operations - 690
- Total Surgeries - 1149
- Retina OP - 72
- OCTS - 44
- Injections - 6
- Glaucoma OP - 30
- Glaucoma VFA - 14
- Operation - 1
- Squint- OP - 10
- Squint Surgery - 1

**Konda Venu Murthy**
Chairman

# కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాఢెకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి

- మా హాస్పిటల్ గత 35 సంవత్సరాల నుండి కంటి సంరక్షణ మరియు కంటి శుక్లం సమస్యలను తగ్గించడంలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తోంది
- అన్ని ఫాకోఎమల్సిఫికేషన్ శస్త్ర చికిత్సలు కేవలం నామమాత్రపు రేటుతో అత్యాధునికమైన కంటి సంరక్షణను అందిస్తోంది.
- ప్రతి నెల క్రమం తప్పకుండా SICS శస్త్రచికిత్సలు చేస్తున్నాము.
- వారానికి నాలుగుసార్లు ప్రజల వద్దకు వెళ్ళి క్యాంపులను నిర్వహిస్తున్నాము.
- నేత్ర శిభిరాలలో మాత్రమే కాకుండా వారానికి 2 రోజులు ఉచిత వాక్ ఇన్ శస్త్రచికిత్సలు చేస్తున్నాము.
- డయాబెటీస్ రెటీనోపతి, గ్లకోమ మరియు మెల్లకన్ను సమస్యలకు మేము చికిత్స చేస్తున్నాము.
- ఇన్ పేషెంట్లకు సరిపడా మొత్తం 100 పడకలు అందుబాటులో ఉన్నాయి.
- మొత్తం ఆపరేషన్ థియేటర్లు 8 మరియు 9 OT టేబుల్స్ అందుబాటులో ఉన్నాయి.
- మొత్తం వైద్యులు 6
- మొత్తం సిబ్బంది 55
- ISO 9001 సర్టిఫికెట్ పొందడం జరిగినది
- ISO 9001 గ్రీన్ సర్టిఫికేట్ పొందడం జరిగినది
- రోగులను రవాణా చేయడానికి 2 బస్సులు ఉన్నాయి
- ఆసుపత్రి 3 ఎకరాల్లో విస్తరించి ఉంది
- ఆసుపత్రికి ఇచ్చే విరాళాలు ఇన్కమ్టాక్స్ 80G నుండి మినహాయించబడ్డాయి.

## Do's - చేయవలసినవి

1. Follow medicine as advised by the Doctor.
డాక్టర్ సూచించిన విధంగా మందులు వాడవలెను.
2. Bring all the prescribed medicines and discharge card every time you come to Hospital.
మీకు ఇచ్చిన చీటీని మరియు డిశ్చార్జ్ కార్డును ఆసుపత్రికి వచ్చిన ప్రతిసారి తీసుకొని రావలెను.
3. Wash your hands properly and instill one drop of the prescribed medicine.
చేతులు శుభ్రంగా కడిగి, రోగికి వ్రాసి ఇచ్చిన కంటి చుక్కల మందును ఒక చుక్క మాత్రమే కంటిలో వేయండి.
4. Give a gap of 10-15 minutes between two different eye drops.
రెండు రకాల చుక్కల మందుల మధ్యన కనీసం 10-15 నిమిషాల వ్యవధి ఇవ్వండి.
5. Use goggles to avoid discomfort from glare and dust for one month.
కాంతి లేదా వెలుతురు నుండి, దుమ్ము నుండి కంటిని కాపాడడానికి నల్ల అద్దాలు ఒక నెలవరకు వాడండి.
6. You can take your normal diet.
మీరు ఎప్పటిలాగానే రోజు తినే ఆహారం తీసుకోవచ్చు.
7. You can watch TV/Read/Write.
మీరు టీవీ చూడడం, చదవడం వ్రాయడం చేయవచ్చు.
8. You can brush and shave. Take care to avoid entry of water into eyes.
మీ కంటి లోనికి నీరు పోకుండా షేవింగ్ చేసుకోవడం, పళ్ళు తోముకోవడం చేయవచ్చు.

## Don'ts - చేయకూడనివి

1. Do not discontinue medication for any reason.
ఏ కారణం చేత నైనా కంటి చుక్కల మందు కాని మాత్రలు కాని వేసుకోవడం ఆపకూడదు.
2. Do not rub your eyes. Do not touch the eye with anything like hand kerchief, cloth or tissue paper.
మీ కంటిని రుద్దటం, కళ్ళు తుడవడానికి చేతి రుమాలు, బట్ట, టిష్యూ పేపర్ లాంటివి వాడటం చేయకూడదు.
3. Do not neglect any general acute infections like Cold, Cough. Consult your doctor immediately.
జలుబు, దగ్గు, మొదలగు తీవ్రమైన అంటూ వ్యాధులు ఉన్నట్లయితే మీ డాక్టరు వద్దకు వెళ్లడంలో అశ్రద్ధ చేయకండి.
4. Do not lift heavy things in the first week after Surgery.
కంటి ఆపరేషన్ అయిన తర్వాత మొదటి వారంలో ఎలాంటి బరువులు ఎత్తకూడదు.
5. Do not take head bath for 2 weeks. Do not splash water to wash your eyes for two weeks.
కంటి ఆపరేషన్ అయిన తర్వాత రెండు వారాల పాటు తల స్నానం చేయకూడదు. కళ్లలోకి నీరు పోకుండా చూసుకోవాలి.
6. Avoid chewing tobacco / Betelnuts etc., Smoking & Drinking Alcohol for one month.
ఒక నెల వరకు పొగాకు, జర్దా మరియు వాటి ఉత్పత్తులు, వక్కలు నమలడం, పొగ త్రాగడం, మద్యపానం లాంటివి చేయకూడదు.
7. Do not put the eye drops in the other eye prescribed for the operated eye.
ఆపరేషన్ చేసిన కంటి కొరకు వ్రాసిన చుక్కల మందు ఆపరేషన్ చేయని కంట్లో వేయకూడదు.